నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
14 మే
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు





# పోటెత్తిన ఓటరు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు గుంటూరు జిల్లాలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఓటర్లు సోమవారం ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు బారులు తీరటం విశేషం. చాలా ప్రాంతాల్లో రాత్రి 7 గంటలకు దాటాక కూడా ఓటర్లు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద

మిగతా 3వ పేజీలో

- పోలింగ్ కేంద్రాలతో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా ఓటర్లు
- చెదురు మధురు సంఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతం
- తెనాలిలో ఓటరుపై చేయి చేసుకున్న ఎమ్మెల్యే శివకుమార్
- పెరగనున్న పోలింగ్ శాతం





# తంగెడలో యుద్ధవాతావరణం

## నాటు బాంబులతో వైకాపా దాడులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం తంగెడలో వైకాపా శ్రేణులు నాటు బాంబులు, పెట్రోల్ సీసాలతో దాడులకు తెగబడ్డారు. పోలింగ్ ముగిసే సమయంలో ఓటు విషయంలో వైకాపా, తెదేపా వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. 6గంటల తర్వాత కూడా పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. ఓటింగ్ శాతం పెరిగితే తమకు నష్టం జరగుతుందేమోనన్న భయంతో వైకాపా మూకలు నాటు బాంబులతో దాడులకు దిగాయి. మరో

మిగతా 3వ పేజీలో

# మాచర్లలో ఈవీఎంల ధ్వంసం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పోలింగ్ ప్రక్రియకు వైకాపా కార్యకర్తలు అడుగడుగునా అడ్డుపడుతున్నారు. పల్నాడు జిల్లా మాచర్లలో ఈవీఎంలను ధ్వంసం చేశారు. దీంతో సిబ్బంది పోలింగ్ నిలిపివేసి.. భయంతో బయటకు వెళ్లిపోయారు. మరోవైపు అదే నియోజవర్గంలోని తుమ్మరకోటలో తెదేపా, వైకాపా వర్గీయుల

మిగతా 3వ పేజీలో











# స్వల్ప ఉద్రిక్తతల నడుమ పల్నాడులో పోలింగ్ ప్రశాంతం

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లాలో కొద్దిపాటి కవింపులు చిన్నపాటి సంఘటనలు మినహ ఓటింగ్ సరళి ప్రశాంతంగా ముగిసింది. ఎవరికివారు ఓడిపోతామని భయంతో వారికి అనుకున్న ప్రాంతాలలో దాడులకు దిగగా అదే తరహాలో ప్రత్యర్థులు ప్రతిదారులకు దిగారు మాచర్లలోని పలు ప్రాంతాలలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అతని తమ్ముడు పలు ప్రాంతాలలో దాడులకు దిగటం ఈవీఎంలను పగలగొట్టడం వంటి సంఘటనలు చోటు చేసుకోగా పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిడిపి నాయకులు పై దాడులు చేశారు అదే తరహాలో తెలుగుదేశం పార్టీ

మిగతా 3వ పేజీలో

# సత్తెనపల్లిలో ఉద్రిక్తతల నడుమ పోలింగ్ పూర్తి







సత్తెనపల్లి,మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో వైసీపీ నుండి మంత్రి అంబటి రాంబాబు,కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణల మధ్య పోటీ తీవ్రంగా ఉంది.ఉదయం 7 గంటలకు ప్రశాంతమైన వాతావర ణంలో మొదలైన పోలింగ్ మధ్యాహ్నం సమయానికి ఉద్రిక్త పరిస్థితులకు చేరుకుంది. ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని 241,242,243, 244 పోలింగ్ కేంద్రాలలో వైసిపి నేతలు రిగ్గింగ్ ఆరోపణలు రావడంతో వైసిపి టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ చెలరేగింది.మంత్రి అంబటి,మాజీ మంత్రి కన్నాల సమక్షంలోనే ఇరువర్గీయులు ఒకరిపై ఒకరు దాడికి దిగారు.దీంతో ఓటర్లు,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న అధికారులు, ఏజెంట్లు భయభ్రాంతులకు గురయ్యారు.రాళ్ళతో,కర్రలతో దాడి చేసుకొన్నారు. ఈ ఘటనలో కన్నా వ్యక్తిగత కెమరా మెన్ ఫణికు తీవ్ర గాయాలయ్యాయి. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గోళ్ళపాడు గ్రామంలోని బూత్ నంబర్ 232లో ఎస్సై పాగోలు బాజీ అనే ఒక ఓటరు పైన లాఠీతో దాడిచేసి కొట్టడంతో అతని కాలు ఎముక విరిగిపోయింది. దీంతో స్థానిక్ ఓటర్లు సదరు ఎస్సై పై చర్యలు తీసుకోవాలంటూ ధర్నాకి దిగారు.కొంత సేపు పోలింగ్ నిలిపివేశారు. సత్తెనపల్లి మండలం పణిదంలో టీడీపీ వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరగ్గా ఇద్దరికీ గాయాలయ్యాయి. పట్టణంలోని బూత్ నంబర్ 40లో ప్రిసైడింగ్ అధికారి రామ్మూర్తి నాయక్ ఓటర్లతో పాటు ఈవీఎం మిషన్ దగ్గరకు వెళ్ళి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆరోపణ రాగా కన్నా లక్ష్మీనారాయణ సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. నార్నెపాడు గ్రామంలో మంత్రి అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ పోలింగ్ పరిశీలించేందుకు వెళ్లగా అక్కడ టిడిపి నాయకులకు వైసిపి నేతలకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో ఉపేష్ వాహనం దెబ్బతింది.పట్టణంలోని 23వ వార్డులో జనసేన నేత రాడ్లు శ్రీనుపై వైసిపి నేతలు దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు.కాగా పట్టణంలోని పార్క్ ఏరియా పోలింగ్ కేంద్రంలో మంత్రి అంబటి రాంబాబు తన ఓటు హక్కును వినియోగించుకోగా, పట్టణంలోని 52వ బూత్ లో కన్నా లక్ష్మీనారాయణ తన ఓటును వినియోగించుకున్నారు. రాత్రి 7 గంటల వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 76% పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అప్పటివరకు క్యూలైన్లో ఉన్న వాటర్ లందరికీ ఒకటోకు కల్పిస్తామని స్పష్టం చేశారు.

## కృష్ణదేవరాలపై రాళ్లదాడి

### - మూడు వాహనాలు ధ్వంసం




నరసరావుపేట మేజర్ న్యూస్

మండలం లోని దొండపాడు గ్రామం లో పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పై వైసీపీ కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.పోలింగ్ కేంద్రం వద్దకు రావటానికి వీలు లేదని గొడవ చేసిన వైకాపా వర్గీయులు. అభ్యర్థికి వచ్చే హక్కు ఉందని చెప్పిన ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ. కొద్దిసేపు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. నరసరావుపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు కాన్వాయ్ పై రాళ్ల దాడి చేసిన వైసీపీ శ్రేణులు. రాళ్ల దాడిలో మూడు కార్లు ధ్వంసం చేశారు.నరసరావుపేట నియోజకవర్గంలో వైసీపీ అరాచకాలు చేస్తోందని టీడీపీ అభ్యర్థులను కేంద్రాల వద్దకు రానివ్వకుండా వైసీపీ శ్రేణులు అడ్డుకోవడం దారుణం అని అన్నారు. దొండపాడు పోలింగ్ కేంద్రం సమస్యాత్మక కేంద్రంగా ముందే చెప్పటం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు టీడీపీ అభ్యర్థులకు సహకరించడం లేదని వైసీపీకి కొంగు కాస్తున్నారని అన్నారు. వైసీపీ శ్రేణుల ఆగడాలకు పోలీసులు పూర్తి మద్దతు ఇస్తున్నారు. దొండపాడు లో జరిగిన ఘటనపై ఎన్నికల సంఘాన్ని పిర్యాదు చేస్తాం. దొండపాడు పొలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్లను వైసీపీ శ్రేణులు బయటకు నెట్టారు. దొండపాడులో రీపోలింగ్ జరగాలి. రీపోలింగ్ జరపాలంటూ ఎలక్షన్ కమిషన్ ను కొరతామన్న నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు.



## ఒప్పిచర్ల పోలింగ్ బూత్ లో ఈవిఎం ధ్వంసం చేసిన దుండగులు

కారంపూడి, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కారంపూడి మండలంలో అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణల మధ్య పోలింగ్ ముగిసింది. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెంబర్ 251 లో ఈవిఎం ను పగులగొట్టారు. దీనితో కొద్దీసేపు అక్కడ ఎన్నిక నిలిచిపోయింది. మరికొద్దీసేపటికి ఎన్నికల అధికారులు మరో ఈవిఎం ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించరు. గ్రామానికి చెందిన వైసీపీ ఎస్టీ సెల్ నాయకుడు పాలకీర్తి. నరేంద్ర పై టీడీపీ వర్గీయలు దాడి చేశారు. అంతేకాకుండా గ్రామానికి చెందిన టీడీపీ వైసీపీ నాయకుల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఒకదశలో టీడీపీ



కార్యకర్తలు పోలీసులతో సైతం వాగ్వాదని దిగారు ఎట్టకేలకు చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ సజావుగా ముగిసింది. కారంపూడిలో 80 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో పలు గ్రామాలలో స్వల్ప ఘర్షణలు మినహా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసాయి. ఎలాంటి అవంచానియ సంఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తే ఏర్పాటు చేసింది.

## నాటు బాంబులతో వైకాపా దాడులు

దాచేపల్లి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం తంగెడలో వైకాపా శ్రేణులు నాటు బాంబులు, పెట్రోల్ సీసాలతో దాడులకు తెగబడ్డారు. పోలింగ్ ముగిసే సమయంలో ఓటు విషయంలో వైకాపా, తెదేపా వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. 6గంటల తర్వాత కూడా పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. ఓటింగ్ శాతం పెరిగితే తమకు నష్టం జరగుతుందేమోనన్న భయంతో వైకాపా మూకలు నాటు బాంబులతో దాడులకు దిగాయి. మరో వైపు రాళ్ల వర్షం కురిపించడంతో ఓటర్లు భయాందోళనకు గురై పోలింగ్ కేంద్రం నుంచి పరుగులు తీశారు. ఓటింగ్ శాతం తగ్గించేందుకే వైకాపా ఇలాంటి దాడులకు పాల్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘర్షణలో సుమారు పది ద్విచక్రవాహనాలు, నాలుగు దుకాణాలు



మంటల్లో దగ్ధమయ్యాయి. బాంబు దాడులు జరుగుతున్నా పోలీసుల నుంచి కనీస స్పందన లేదని తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతం కావడంతో పోలీసు బలగాలు కూడా సకాలంలో అక్కడికి చేరుకోలేక పోయాయని అధికారులు చెబుతున్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్



వినుకొండ, మేజర్ న్యూస్: గుంటూరు నుంచి పట్టణానికి వచ్చి ఏబీయమ్ స్కూల్ లోని బూత్ నెంబర్ 191 బూత్ లో తమ ఓటుహక్కును కుటుంబంతో సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరిశపోగు సునీల్ కుమార్ వినియోగించు కున్నారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటు వేయడం మన హక్కు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# దుగ్గిరాల మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల గ్రామాల్లో మే నెలలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. దుగ్గిరాల మండలంలోని 18 గ్రామాల్లో 58 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 51 వేల 376 మంది ఓటర్లు ఉండగా ప్రతి ఒక్కరు తమ ఓటును వేసేందుకు అధికారులు ప్రత్యేకంగా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు బారులు తీరి, గంటల తరబడి క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల గ్రామాల్లో చిన్నచిన్న స్వల్ప గొడవలు మినహా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. ఉదయం నుండే ప్రారంభమైన ఎన్నికలకు సంబంధించి పలు గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించటంతో ఓటర్లు బారులు తీరారు. దీంతో పోలింగ్ మందగించింది. పెద కొండూరు,చిలువూరు, పెనుమూలి, దుగ్గిరాల, రేవేంద్రపాడు ,ఈమని తదితరచోట్ల స్వల్ప తోపులాటలు జరగగా పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో యధావిధిగా పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద 144 వసెక్షన్ విధించిన దాఖలాలే లేనందున పోలింగ్ కేంద్రాల వద్దకు నాయకులు నిర్భయంగా తమ తమ అనుచరులతో వెళ్లి హవా కొనసాగించడం విశేషం. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మండు ఎండను సైతం లెక్కచేయకుండా ఈవీఎంలు మొరాయించినప్పటికీ. పోలింగ్ మందగించిన వెనుదిరగక, రోడ్లపైనే బారులు తీరారు. మహిళలు వృద్ధులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనేక వ్యయ ప్రయాసలకు గురైనారు. బూతుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించలేదని నీరు మజ్జిగ అందుబాటులో లేవని పలువురు ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు .మండలంలోని 58 బూతులకు 80 మంది పోలీసులు విధులకు హాజరైనందున, పోలింగ్ కేంద్రాల వద్ద తోపులాటలు స్వల్ప ఘర్షణ.లు దాడులు జరిగాయని, ఇటువంటి ఎన్నికలు గతంలో జరగలేదంటూ సీనియర్ సిటిజన్స్ పలువురు ఆందోళన వ్యక్తం చేశారు . మధ్యాహ్నం 1:00 కి 45% పోలింగ్ జరగగా మధ్యాహ్నం రెండు గంటలకు 50% వరకు పోలింగ్ జరిగింది .ఉత్సాహంగా ఉల్లాసంగా ఓట్లు వేయడానికి పట్టణాల నుండి పెద్ద ఎత్తున ఓటర్లు తరలి రావడంతో పోలింగ్ ప్రక్రియ శాతం పెరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు 50% మేరకు పోలింగ్ జరిగినట్లుగా అధికారులు తెలిపారు .పార్టీ నాయకులు మధ్య స్వల్ప వాదనలు 247 248 249 పోలింగ్ బూతులు వద్ద జరిగినప్పటికీ అధికారులు కనుచూపుమేరలో లేకపోవడం విశేషం. కాగా రిటైర్డ్ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ తమ ఓటు హక్కును దుగ్గిరాల గ్రామంలో వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను డిజిపి కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఎస్పి జి. శ్రీకాంత్ పరిశీలించి ప్రశాంతంగా జరుగుతున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో స్వల్ప సంఘటనలు. తోపులాటలు వివాదాలు జరగడంతో రూరల్ సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్సై బి .మహేంద్ర పలు చర్యలు తీసుకున్నారు. ఏది ఏమైనా మండలం గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఓటర్లు అధికారులు గాలి పీల్చుకున్నారు.

# పోటెత్తిన ఓటరు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం వివరాలు తెలియటానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. గుంటూరు జిల్లాలో స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. తెనాలి ఎమ్మెల్యే శివకుమార్. స్థానిక ఐతానగర్లో ఒక పోలింగ్ కేంద్రంలో ఓటర్పై చేయి చేసుకోవడం, ఓటరు తిరగబడి ఎమ్మెల్యే పై చేయి చేసుకోవడం సంఘటన జరిగింది. దీంతో ఎన్నికల కమిషన్ సీరియస్ గా తీసుకొని తెనాలి వైకాపా అభ్యర్థి శివకుమార్ ను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది . జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దంపతులు మంగళగిరిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతోపాటు పలువు ప్రముఖులు ఆయా ప్రాంతాల్లో ఓటు వేశారు.

**యువత...పోటెత్తిన ఓటు !**

జిల్లాలో ఈసారి పోలింగ్ లో కొత్త కాంబినేషన్స్ కనిపిస్తున్నాయి. వృద్ధులు సాధారణంగా ఓటింగుకు రారు. అరాకొరా వచ్చిన వారినే ఎపుడూ పోలింగ్ ఎల్కేంద్రాల వద్ద ఫొటోలు తీసి హైలెట్ చేస్తూ ఉంటారు. కానీ చిత్రంగా మండే మే ఎండలను సైతం లెక్క చేయకుండా వృద్ధులు ఈసారి పోలింగ్ కేంద్రాల వద్దకు క్యూ కట్టారు. దాంతో పాటు మహిళలు కూడా ఈసారి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇది కూడా ఒక రికార్డు గానే చూస్తున్నారు. 2019లో మహిళలే రాత్రి పది గంటల వరకూ క్యూ లైన్లలో ఉంటూ ఓటేశారు. ఈసారి అంతకు మించి రెట్టింపు ఉత్సాహంతో మహిళలు పోలింగ్ బూతుల ముందు ఉదయాన్నే తరలి రావడం మరో విశేషంగా చూస్తున్నారు. ఇక యువత పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించడం. సాధారణంగా యువతరం పోలింగ్ కి కడు దూరంగా ఉంటుంది. సెలవు వస్తే దానిని వేరే వ్యాపకాలకు వెచ్చించే యువత ఈసారి మాత్రం పట్టుబట్టి గంటల తరబడి క్యూ లైన్లలో కాపు కాసి ఓటేసి విజయగర్వంతో బయటకు వెళ్ళడం అంతా చూస్తున్నారు. ఈ మూడు రకాల వర్గాలు వాటి కాంబినేషన్ ని ఏ విధంగా చూస్తారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. వచ్చిన ఓట్లు అన్నీ మాకే అని ప్రధాన రాజకీయ పార్టీలు చెప్పుకుంటున్నాయి. సంక్షేమ పథకాలు తాము అమలు చేశాం కాబట్టి ఈ స్పందన అని వైసీపీ అంటూంటే ఇంత పెద్ద ఎత్తున జనాలు పోలింగ్ కేంద్రానికి సూర్యుడు ఉదయించకముందే క్యూ కట్టడం అంటే అది కచ్చితంగా ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకతకు కారణం అని టీడీపీ అంటోంది

ఇంకో వైపు చూస్తే యువత ఓటెత్తడం చాలా కొత్త సమీకరణగా ఉంది. ఏపీ రాజకీయాల్లో యువతకు ఆకట్టుకునే అంశాలు ఏమి ఉన్నాయి అన్నది చర్చగా ఉంది. అయితే యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతోందని వారిలో ఆవేదన ఆక్రోశానికి ఇది ఒక జవాబుగా చూడాలని అంటున్న వారు ఉన్నారు. ఏపీలో మంచి ప్రభుత్వాన్ని ఎంచుకోవడం తమ బాధ్యత అని భావించి ఈసారి యువత వచ్చింది అని కూడా అంటున్నారు. వీటికి మించి ఈసారి కొత్తగా ఓట్లు వేసే వారు కూడా ఉన్నారు. 18 ఏళ్ళు నిండిన వారు అంతా ఈసారి ఓటెత్తారు. వారు ఎంతో ఉత్సాహంగా మే 13వ తేదీ కోసం ఎదురు చూశారు. ఈ బిగ్ డేని వారు ఉపయోగించుకుని తాము ఓటేసి ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామిగా కావాలని భావిస్తున్నారు. దీంతో ఆ సెక్షన్ కూడా ఈసారి పోలింగ్ బూతులలో కనిపించడంతో కళకళలాడింది. ఇక నడి వయసు వారు, మధ్య తరగతి వర్గాలు ప్రత్యేకించి అర్బన్ ఓటర్లు ఈసారి రావడంతో ఎవరికి ఈ పోలింగ్ అనుకూలం ఎవరికి ప్రతికూలం అన్న చర్చ వాడిగా వేడిగా సాగుతోంది. అయితే సాయంత్రం ఆరు దాటేవరకూ పోలింగ్ సాగుతుంది కాబట్టి పూర్తి పోలింగ్ శాతం వస్తే ఎంతో కొంత అంచనాకు చిక్కుతుందని అంతా అంటున్నారు.

**ఓటరు చెంప కొట్టి తాను తిన్న చెంప దెబ్బతిన్న తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి!**

ఓటరు ఈ రోజు దేవుడు. నిజంగా ఒక రోజు సుల్తాన్. అటువంటి ఓటరు దేవుడిని తమను కరుణించమని వేడుకోవాలి ఓటరు ఈ రోజు దేవుడు. నిజంగా ఒక రోజు సుల్తాన్. అటువంటి ఓటరు దేవుడిని తమను కరుణించమని వేడుకోవాలి. వారు దయతో అందలం అధిష్టించాలని ఆశించాలి. కానీ ప్రజాస్వామ్యానికి పండుగ అయిన పోలింగ్ వేళ దేవుడు లాంటి ఓటరన్న మీద ఒక ఎమ్మెల్యే అభ్యర్థి దాడి చేసి చెంప దెబ్బ కొట్టారు. ఆ ఓటరు కూడా అంతే వేగంగా ఎమ్మెల్యే చెంప మీద కొట్టారు. ఇది గుంటూరు జిల్లా తెనాలిలో జరిగింది. ఒక విధంగా వైసీపీ అభ్యర్థిని ఇది చేదు అనుభవం గానే అంతా చూస్తున్నారు. ఎమ్మెల్యే ఓటరుని కొట్టడం తప్పే అయినా ఓటరు నుంచి తిరిగి చెంప దెబ్బ తగిలించుకోవడం దారుణమైన పరాభవంగా చూస్తున్నారు.

# స్వల్ప ఉద్రిక్తల నడుమ పల్నాడులో ప్రశాంతంగా పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటు అభ్యర్థి శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు నరసరావుపేట మండలంలోని దొండపాడు లో బూతులు ఓటింగ్ సరళి ఎలా ఉందో అడిగేందుకు వెళ్లగా అతని అనుమతి లేదని అక్కడ స్థానిక నాయకులు గొడవ దిగారు. ఆర్ వో ను సంప్రదించగా అతను బరిలో ఉన్న అభ్యర్థి అతనికి ఆ హక్కు ఉంది అన్నప్పటికీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు దాడులకు దిగారు దానికి ప్రతిఘటనగా అరవింద బాబు అనుచరులు గోపిరెడ్డి ఇంటిపై పెద్ద అడిగి దిగి సమీపంలో అందుబాటులో ఉన్న కార్ల అద్దాలను ధ్వంసం చేశారు వినుకొండ నియోజకవర్గం గొడవలకు దిగగా కొద్దిపాటి గాయాలతో కార్యకర్తలు బయటపడ్డారు ఇటువంటి సంఘటన మినహా భారీగా గొడవలు లేదా దాడులు ప్రతి దాడులు లేకుండా పలనాడు ప్రాంతంలో ప్రశాంతంగా ఎన్నికల ముగిసాయి. ఓటింగ్ను నిర్వహించడంలో పోలీసులు సమన్వయం పాటించి ప్రణాళికబద్ధంగా విజయం సాధించారని చెప్పవచ్చు. ఆయా నియోజకవర్గాల పోలీస్ అధికారులు ముందస్తుగా నియోజకవర్గ పరిస్థితులను ఉన్నతాధికారులకు ఎన్నికల అధికారులకు వివరించడంతో కేంద్ర బలగాలను సమస్య ఆత్మక ప్రాంతాలకు పంపి ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎటువంటి సందేహం లేదు. ఓటింగ్ సరైన పరిశీలిస్తే గతంలో కంటే పెరిగిందని వాటర్లో రేకుదాము నుండి సాయంత్రం వరకు వేచి ఉండి ఓటి హక్కును వినియోగించుకోగా గెలుపు పై ఎవరికి వారు దీమా వ్యక్తం చేస్తున్నారు. జూన్ 4వ తేదీ ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన డీజీపీ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఎస్పీ జి.శ్రీకాంత్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లను సోమవారం డిజిపి కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఎస్పి జి. శ్రీకాంత్ పరిశీలించారు. మంగళగిరి నియోజ కవర్గం లోని పలు పోలింగ్ బూత్ లను ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పరిశీలించడం జరిగిందన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించు కుంటున్నారని ఎస్పీ అన్నారు. ఓటర్లు ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఎటువంటి గొడవలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందున ఓటర్లు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుంటున్నారని ఎస్పీ శ్రీకాంత్ అన్నారు. పోలింగ్ బూత్‌లలో ఓటర్లు ఉదయం నుండి బారులు తీరినందున పోలింగ్ శాతం అధికంగా ఉంటుందని అన్నారు. దుగ్గిరాలలోనీ 9 పోలింగ్ స్టేషన్ లను పరిశీలించగా ఓటర్లు తమ ఓటు హక్కును శాంతియుతంగా వినియోగించుకుంటున్నారని అన్నారు. సాయంత్రం వరకు తమ ఓటు హక్కును. ఏ టువంటి ఘర్షణలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ఓటర్లను శ్రీకాంత్ కోరారు. ఎస్పి జి. శ్రీకాంత్‌తో పాటు డిఎస్పి బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**తాడికొండ, మేజర్ న్యూస్ :** చెదురు మొధురు ఘటనలు మినహా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వేసవికాలం కావడంతో తెల్లవారుజాము నుండి ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. మండలంలో 57 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మందకోడిగా సాగిన పోలింగ్ మూడు గంటల నుండి పోలింగ్ సరళి పెరిగింది. మండలంలో 70 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నారైలు ఇతర రాష్ట్రాలలో ఉన్న ఓటర్ల సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిడుముక్కల గ్రామంలో టిడిపి, వైఎస్ఆర్సిపి నాయకులు మధ్య జరిగిన వివాదంలో మాజీ సర్పంచ్ బండ్ల శివయ్య తలకు స్వల్ప గాయమైంది. లచ్చన్న గుడిపూడి లో ఇరు వర్గాలు పోలింగ్ కేంద్రం వద్ద వాగ్వాదానికి దిగటంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు. రావెల, లాం గ్రామాలలో స్వల్ప వివాదాలు చోటుచేసుకున్నాయి. ఎలాంటి కేసులు నమోదు కాలేదు. పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## మాచర్లలో ఈవీఎంల ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో అక్కడ పోలింగ్ నిలిచిపోయింది. ఐజీ శ్రీకాంత్, ఎస్పీ బిందుమాధవ్ ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రెంటాలలో తెదేపా అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి వాహనంపై వైకాపా మూకలు రాళ్ల దాడి చేశారు. పోలింగ్ సరళిని చూసేందుకు వెళ్లిన ఆయనపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో వైకాపా, తెదేపా వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘటనను చిత్రీకరిస్తున్న మీడియా సిబ్బంది కళ్లలో వైకాపా మూకలు కారం కొట్టారు. వెల్దుర్తి మండలం లచ్చుంబాయి వద్ద తెదేపా అభ్యర్థి బ్రహ్మారెడ్డి కాన్వాయ్‌పై వైకాపా కార్యకర్తలు దాడి చేశారు. కాన్వాయ్‌లోని కారుకు నిప్పు పెట్టారు.

## తంగెడలో యుద్ధవాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

వైపు రాళ్ల వర్షం కురిపించడంతో ఓటర్లు భయాందోళనకు గురై పోలింగ్ కేంద్రం నుంచి పరుగులు తీశారు. ఓటింగ్ శాతం తగ్గించేందుకే వైకాపా ఇలాంటి దాడులకు పాల్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘర్షణలో సుమారు పది ద్విచక్రవాహనాలు, నాలుగు దుకాణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. బాంబు దాడులు జరుగుతున్నా పోలీసుల నుంచి కనీస స్పందన లేదని తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతం కావడంతో పోలీసు బలగాలు కూడా సకాలంలో అక్కడికి చేరుకోలేక పోయాయని అధికారులు చెబుతున్నారు.

**తెదేపా అభ్యర్థి అరవిందబాబు కారుపై వైకాపా శ్రేణుల దాడి**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద వైకాపా వర్గీయులు హల్‌చల్ చేశారు. పలువురు ఓటర్లపై దాడికి పాల్పడటంతోపాటు తెదేపా అభ్యర్థి చదలవాడ అరవింద్ బాబు కారుపై దాడి చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జి చేసి వారిని చెదరగొట్టారు. అక్కడితో ఊరుకొని వైకాపా మూకలు అక్కడినుంచి వెళ్లిపోయి స్థానిక తెదేపా కార్యాలయంపై దాడికి ప్రయత్నించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న 101 సంవత్సరాల వృద్ధురాలు



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి సీ కే గర్ల్స్ హైస్కూల్లోని 156వ పోలింగ్ బూత్ లో సోమవారం 11వ వార్డుకు చెందిన చింతక్రింది లక్ష్మీనరసమ్మ అనే 101 సంవత్సరాల వృద్ధురాలు ఓటు హక్కు వినియోగించుకుంది.

## ఓటు హక్కును వినియోగించుకున్న నిమ్మగడ్డ రమేష్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** రిటైర్డ్ ఐఏఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు. దుగ్గిరాల బాలికల హైస్కూల్లోని 247 పోలింగ్ బూత్ లో తమ తొలి ఓటును వేశారు. గత ఏడాది తన పుట్టిన ఊర్లో ఓటు హక్కు పొందారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిమ్మగడ్డ రమేష్ కుమార్ కోరారు.

## సొమ్మసిల్లి పడిపోయిన మహిళా ఓటర్



**తాడికొండ మేజర్ న్యూస్ :** అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో తో ఓ మహిళ ఓటరు పోలింగ్ కేంద్రం వద్ద పడిపోయింది. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండకు చెందిన బండ్లమూడి అనంతలక్ష్మి ఓటు వేసేందుకు సోమవారం జయ భారత కాలనీలోని 57వ బూత్ కు వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. క్యూ ఎక్కువగా ఉండటంతో ఓటు వేసేందుకు వచ్చిన అనంతలక్ష్మి పడిపోయింది. స్పందించిన ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్ చలివేంద్రం హైమావతి, అనంతలక్ష్మికి వైద్య సహాయం తో పాటు గ్లూకోజ్ నీరు అందించి బిపిని చెక్ చేశారు. కొద్ది విరామం అనంతరం ఆమె తమ ఓటు హక్కును వినియోగించుకొని ఇంటికి వెళ్లారు. హెల్త్ సిబ్బందిని పలువురు ఓటర్లు అభినందించారు.

## తెనాలి వైకాపా అభ్యర్థిని అదుపులోకి తీసుకోండి పోలీసులకు ఈసీ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




తెనాలి వైకాపా అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. పోలింగ్ పూర్తయ్యే వరకు శివకుమార్‌ను గృహనిర్బంధంలోనే ఉంచాలని పేర్కొంది. ఈసీ ఎందుకు చర్యలు తీసుకుందంటే. పోలింగ్ కేంద్రంలో శివకుమార్ క్యూలైన్‌లో వెళ్లకుండా నేరుగా వెళ్లడంపై ఓటరు అభ్యంతరం చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన శివకుమార్.. ఓటరు చెంపపై కొట్టారు. వెంటనే ప్రతిఘటించిన ఓటరు.. వైకాపా అభ్యర్థి చెంప చెళ్లుమనిపించారు. అనంతరం శివకుమార్ అనుచరులు ఓటరుపై విచక్షణారహితంగా దాడికి దిగారు. ఈ ఘటన ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో చర్యలు తీసుకుంది.

## కాలినడకన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి సోమవారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను కాలినడకన సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను నిశితంగా గమనించారు. సిబ్బందికి అధికారులకు సలహాలు, సూచనలు అందించారు. నగరంలోని పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్, కొత్తపేట, లాలా పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లతో మాట్లాడారు. ఓటర్లను ఇబ్బందులకు పెట్టవద్దని సూచించారు. ఏదైనా ఘర్షణ జరిగే అవకాశం ఉంటే ముందుగా తెలియజేయాలని పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్, ఓటర్ల క్యూ లైన్ విధానం తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో పోలీస్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలను కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న చంద్రబాబు, లోకేష్ కుటుంబం





**మంగళగిరి మేజర్ న్యూస్**

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చంద్రబాబు ఆయన సతీమణి భువనేశ్వరితో కలిసి చేరుకొని ఓటు వేశారు.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి అదే పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఓటు వేసేందుకు జనం చూపిస్తున్న చొరవ మరువలేనిదన్నారు. ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవని తెలిపారు. భవిష్యత్తును తీర్చిదిద్దేవి ఈ ఎన్నికలే అని ప్రజలు గుర్తించారన్నారు."ఓటు మీ జీవితాన్ని మారుస్తుందని భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని విదేశాలతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని తెలుగు వారు కూడా ఓటు వేసేందుకు వస్తున్నారని అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పవన్ కళ్యాణ్





**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంగళగిరిలోని 197 పోలింగ్ కేంద్రంలో సతీ సమేతంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. గతంలో వైసీపీ నేతలు ఏపీలో పవన్ కళ్యాణ్ కు ఓటు లేదని విమర్శలు గుప్పించారు. ఆయన పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి కాలనీలో తన ఓటు నమోదు చేసుకున్నారు. నేడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పవన్ కళ్యాణ్ సతీమణితో కలిసి బూత్ కు వచ్చి తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ బూత్ వద్ద పవన్ కళ్యాణ్ ను చూడటానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు దీనితో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.

## పొన్నూరులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పొన్నూరు నియోజకవర్గం లో మొత్తం 2 లక్షల 27 వేల135 ఓటర్లు ఉండగా 1 లక్ష 9 వేల 8 మంది పురుషులు,1 లక్ష18 వేల116 మంది స్త్రీలు ఓటర్లు ఉండగా నియోజకవర్గంలో పొన్నూరు చేబ్రోలు పెదకాకాని మండలాలకు మొత్తం 228 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం ఆరు గంటల నుండి ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. మహిళలు వృద్ధులు వికలాంగులు సైతం భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హైదరాబాదు బెంగుళూరు లతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఇక్కడికి రావడం జరిగింది. వారిని ఇక్కడికి రప్పించేందుకు బస్సులను సైతం ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. సాయంత్రం ఏడు గంటలకు ఎన్నికల పోలింగ్ శాతం 73.84 నమోదైనట్లు అధికారులు తెలిపారు. మరికొన్ని చోట్ల పోలింగ్ ఇంకా జరుగుతుండటంతో 75 శాతానికి పైగా ఓటింగ్ జరగవచ్చని వారు తెలిపారు. అక్కడక్కడ చిన్నచిన్న సంఘటన మినహా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. గతంలో కన్నా ఓటర్లు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల అధికారులు పోలీసు సిబ్బంది కృషి చేశారు.

## తెనాలి, మాచర్ల ఘటనలను తీవ్రంగా పరిగణించిన ఈసీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అమరావతి: గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా మాచర్ల, అనంతపురంలో జరిగిన సంఘటనలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దాడులకు పాల్పడిన వారిపై గృహనిర్బంధంతో పాటు కేసులు పెట్టాలని ఈసీ ఆదేశించింది. పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించింది. సాయంత్రం 4-6 గంటల మధ్య ఎలాంటి ఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది.

**ఏపీలో శాంతిభద్రతలు విఫలం: ఈసీకి తెదేపా ఫిర్యాదు**

ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈమేరకు తెదేపా అధినేత చంద్రబాబు రాసిన లేఖతో పాటు మరో 11 ఫిర్యాదులను మాజీ ఎంపీ కనక మేడల రవీంద్ర కుమార్ ఈసీకి అందజేశారు. ఉదయం నుంచి రాష్ట్రంలో 120కి పైగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఓటు వేసిన ప్రముఖులు












గుంటూరులో సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి దంపతులు, జేసీ కీర్తి చేకూరి దంపతులు,. బృందావన్ గార్డెన్స్‌లోని, దివ్యాంగుల వసతి గృహంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఓటు హక్కు వినియోగించుకున్న గల్లా మాధవి, ఓటు హక్కు వినియోగించుకున్న గుంటూరు పార్లమెంటు తెదేపా అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



# ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ముగింపు

- పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు
- అత్యధికంగా ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా ఓటర్లు





వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వినుకొండ మండలం లో ఓట్లు వేయడానికి ఉదయం 7 గంటల నుండే జనం బారులు తీరారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అధికారులు అన్ని ఏర్పాట్లను చేసి ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు.వినుకొండ పట్టణంలోని ధర్మపురి కాలనీ నందు పింక్ పోలింగ్ స్టేషన్ను ఏర్పాటు చేసారు.ఎంతో ఆహ్లాద కరమైన వాతావరణం లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలం లోని విట్టమరాజుపల్లి పోలింగ్ బూతువద్దకి వెళ్లిన ఎన్డీఏ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు కారును వైసీపీ వర్గీయలు అడ్డగించటం జరిగింది. అక్కడ వీడియోలు తీస్తున్న స్కాడ్ పై దాడి చేసి మరీ వారివద్ద వున్న కెమెరాలు పగుల గొట్టారు.కొన్నిచోట్లాఈవీఎం లు మురాయించటం తో ఎన్నికల ఆలస్యంగా జరిగాయి.కూటమి అభ్యర్థి శ్రీ ఆంజనేయులు ఫ్యామిలీతో కలిసి, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫ్యామిలీతో కలిసి సాధారణ ప్రజలు లాగా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.వైసీపీ కార్యకర్తలు టిడిపి కార్యకర్తలు పలు వార్డుల్లో దాడులకు పాల్పడగా పోలీసులు వచ్చి ఇరువు వర్గాలను చెదరగొట్టారు.మొత్తానికి పట్టణంలోఎన్నికలు సజావుగా సాగింది.

**ఈపూరు మండలం**

పోలింగ్ కేంద్రాలకు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు జనం పోటెత్తారు.ఆ రాష్ట్రాల్లో వలసలు వెళ్లి బతుకుతున్న వలస కార్మికులు సైతం దూర ప్రాంతాల నుంచి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొచ్చర్ల కొండముట్ల పెనుమెల్ల తదితర గ్రామాల్లో మాటల యుద్ధంతో ఇరు వర్గాలు ఘర్షణ పడ్డారు. పలు సంఘటన మినహా మండలంలో ఎన్నికలు సజావుగా సాగాయి.

**నూజెండ్ల మండలం**

మండలంలో పలుచోట్ల అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్నది.జంగాలపల్లి లోని ఒక బూతులు ఏజెంట్లు మధ్య జరిగిన చిన్న వాగ్వాదానికి ఎలక్షన్ రెండు గంటలు ఆపేయడం జరిగింది.వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు గంటకు పైగా బూతులో వెళ్లి కూర్చోవడంతో రావడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది.టిడిపి వర్గీయులు దీనిని ఖండించడంతో వైసిపి ఏజెంట్ కిషోర్ ఉద్దేశపూర్వకంగా ఈవీఎంని కింద పడేయడంతో పోలింగ్ నిలిచిపోయింది.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మచ్చని మల్లికార్జునరావు సంఘటన స్థలానికి చేరుకొని ఎన్నికలు సజావుగా జరిపించాలని ఆర్ ఓ కు, పోలీసులకు విజ్ఞప్తి చేశారు.బొల్లాని బయట పంపించాలని టిడిపి శ్రేణులు నేలపై బైఠాయించడంతో డి.ఎస్.పి,అడిషనల్ ఎస్పీలు అక్కడికి చేరుకొని ఇరువురిని బయటకు పంపించారు. అలాగే చెరుకుంపాలెం గ్రామంలో ఎస్సీ ఓట్లను ప్రభావితం చేస్తున్నారని కోపంతో వైసిపి వర్గీయులు టిడిపి వర్గీయులు పై రాడ్లు కర్రలతో దాడి చేయగా ఇరువురికి గాయాలయ్యాయి. త్రిపురాపురంలో ఏజెంట్ కి డబ్బులతో ప్రలోభ పెట్టి వెనక పోయేసరికి ఏజెంట్గా కూర్చున్న వ్యక్తిని బయటికి తీసుకువచ్చి కర్రలతో రాడ్లతో కొట్టారు.జడ్పిటిసి జడ్డా రామయ్య కారును ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురి చేశారు.

**బొల్లాపల్లి మండలం**

మండలంలో ఓట్లు వేసేందుకు మహిళా ఓటర్లు పోటెత్తారు. పలు గ్రామాల్లో ఏవీఎంలు మురళించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రేమిడిచర్ల గ్రామంలో తగినంత మంది పోలీస్ బలగాలు లేకపోవడంతో ఓటర్ల ఒత్తిడికి అధికారులు తలుపులు మూసివేసి కొంత టైం ఎలా ఎన్నికను ఆపడం జరిగినది.

**శావల్యాపురం మండలం**

మండలంలో ఒకటి రెండు అవాంఛనీయ సంఘటనలు మినహా ఎన్నికలు సజావుగానే సాగాయి.ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన ఫ్యామిలీతో కలిసి స్వగ్రామమైన వేల్పూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.కారుమంచి గ్రామంలో ఒక బూతులు అధికారుల నిర్లక్ష్యం వలన 200 ఓట్లు పైగా ఉండగానే ఈవి ప్యాడ్ ఆగిపోయాయని, చార్జింగ్ లేదని షాక్ తో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిలుపుదల చేశారు.మొత్తానికి వినుకొండ నియోజకవర్గం లో చెదురు మొదలు ఘటనలు మినహా ఎన్నికలు సజావుగానే సాగాయి.





# మంగళగిరిలో 6 గంటల వరకు 70 శాతం పోలింగ్

**-చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతం**

**-తాడేపల్లిలో టిడిపి వైసిపి మధ్య ఘర్షణ**

**-నులకపేటలో ఘర్షణ**

**-నవులూరులో రౌడీ షీటర్ ఆగడం..**

**-ఇంకా కొన్ని బూతులలో బారులు తీరిన ఓటర్లు**

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్: మంగళగిరి నియోజక వర్గంలో చెదురు చెదురు మొదలు ఘటనలు మినహా ఎన్నికల ప్రశాంతంగా ముగిసాయి. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 68.6 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల కమిషనర్ రాజకుమార్ గనియా తెలిపారు. ఇంకా కొన్ని బూతులలో ఓటర్లు నిలుచుండటంతో పోలింగ్ 9 గంటల వరకు జరిగే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. కాగా తాడేపల్లి మండలం ఉండవల్లిలో టిడిపి వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది .ఈ ఘర్షణను చిత్రీకరిస్తున్న జర్నలిస్టుపై తాడేపల్లి సిఐ బెదిరింపులకు దిగటం తీవ్ర చర్చ నియాంశమైంది. ఈ విషయమై విలేకరులు ఆందోళన చేపట్టారు. అలాగే నులకపేటలో పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైసిపి టిడిపి కార్యకర్తలు బాహా బాహీకి దిగారు. ఓటర్లను కొందరు అజ్ఞాత వ్యక్తులు ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఇరు పార్టీల ఏజెంట్లు ఆరోపణ చేశారు. దీనితో ఇరువర్గాల వారు పిడుగులు కురిపించు కున్నారు. దీనితో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. ఈ ఘటనలను నివారించలేక పోలీసులు చేతులెత్తేశారు .మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో వైసీపీకి చెందిన ఒక రౌడీషీటర్ బూత్ వద్ద భయానక వాతావరణ సృష్టించారు. వైకాపా నాయకుడు తోట సాంబయ్య మరియు అతని అనుచరులు టిడిపి వర్గీయులపై దాడులకు దిగారు. టిడిపికి మద్దతు తెలుపుతున్న సొంత అన్న పైనే దాడికి దిగటం తీవ్ర చర్చనీయాంసమైంది. ఆ రౌడీషీటర్ ఒక హత్య కేసులో నిందితులు కావడం గమనార్హం .ఇంత జరుగుతున్న పోలీసులు వైసీపీ చెందిన రౌడీషీటర్ను అదుపులోనికి తీసుకుపో తీసుకోకపోవడం విమర్శలకు దారితీసింది. ఆరో బెటాలియన్ పోలీసులు ఆర్వో కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల విధులకు వెళ్లి సోమవారం మహారాష్ట్ర నుండి వచ్చిన పోలీసులు తమకు ఓటు హక్కు కల్పించకపోవడం తో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో విధులకు వెళ్లి వచ్చిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని గతంలో అధికారులు చెప్పి నేడు ఆ అవకాశం ఇవ్వకపోవడంతో వాగ్వాదానికి దిగారు. 143 మంది ఏపీఎస్పీ బెటాలియన్ పోలీసులు మధ్య ప లా అండ్ ఆర్డర్ పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తమకు ఓటు హక్కు కల్పించాలని బెటాలియన్ పోలీసులు డిమాండ్ చేశారు. కాగా అక్కడక్కడా కొన్ని బూతులలో ఈ వి ఎం లు మోరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. ఆత్మకూరు బూత్ లో సాయంత్రం 6:00 కు పెద్ద ఎత్తున ఓటర్లు బారు లు తీరి నిల్చున్నారు. దీనితో వారందరికీ ఓటు హక్కు వినియోగించుకోవడానికి రెండు గంటలకు పైగా పడుతుందని అధికారులు తెలిపారు.ఇదిలా ఉంటే మంగళగిరి టిడ్కో కేంద్రం వద్ద 98% పోలింగ్ జరగటం విశేషం. 141 బూత్ వద్ద 1118 ఓట్లకు గాను 1035 ఓట్లు పోయాయి. అలాగే 141 బూత్ వద్ద 1050 ఓట్లకు గాను 989 ఓట్లు పోలయ్యాయి .మొత్తం 2168 ఓట్లకు గాను 2024 ఓట్లు పోలయ్యాయి. మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు పోలింగ్ అవ్వడం టిడ్కో గృహ సముదాయం కావడం విశేషం. ఏది ఏమైనా మంగళగిరి నియోజకవర్గంలో చేదురు మధుర పోలింగ్ ప్రశాంతంగా ముగియటం అధికారులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



# అరాచకాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు: జీవి





వినుకొండ మేజర్న్యూస్:న్యూజండ్ల మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో ఎన్నికల సందర్భంగా టిడిపి వర్గీయులపై వైసీపీ వర్గీయులు రాళ్లు కర్రలతో దాడి చేసి గాయపరిచారు. గాయపడి వారిని,కూటమి అభ్యర్థిజీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు వినుకొండ గవర్నమెంట్ హాస్పిటల్లో పరామర్శించారు. జరిగిన సంఘటన జీవి, మక్కెనలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జీవి మాట్లాడుతూ అధికార మదంతో అధికారం ఉందని బొల్లా ప్రజలని బాధలకు గురి చేస్తున్నాడని అన్నారు. జెడ్పిటిసి రామయ్య మీద దారుణంగా దాడి చేయగా త్రుడిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారని అన్నారు. ఏజెంట్లు ఆపాలని భయభ్రాంతులకు గురి చేయడానికి ట్రై చేశారన్నారు. వినకపోయేసరికి కత్తులు రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు అన్నారు. బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామంలో వైసిపి గుండాలు ఎస్సీ దళితులు ఇళ్లపై స్వైర విహారం చేసి వెంటబడి వెంటబడి కొట్టారన్నారు.బొల్లా అధికారం మదంతో అధికారం ఉందని ఇలా చేస్తున్నాడన్నారు.వైసిపి గుండాల దౌర్జన్యం ఇంకా ఎంతకాలం సాగుతుందని జూన్ 4వ తారీఖు వరకు న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పక్కన పోవడం ఖాయం అన్నారు.తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ప్రభుత్వం రావాలని ప్రజలందరూ ఎండలో కూడా లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడి ఓట్లు వేశారన్నారు. చంపు తానని బెదిరించిన ప్రాణాలకు తెగించి మరీ ఏజెంట్లుగా నిలబడిన కార్యకర్తలు అందరికీ రుణపడి ఉంటానని ఆయన కొనియాడారు.ఎక్కడ ఎక్కడ దాడులు జరిగాయో అధికారులు సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించే వరకువదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.ఈ ఉద్దేశపూర్వ కంగా జరిగిన దాడులను ఆయన అన్నారు. ఇలాంటి పునరావృతం కాకుండా పోలీస్ వారు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు.మక్కెన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కోటం గెలవబో తుందని ఈ దాడులకు బ్రహ్మనాయుడు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. బొల్లా ఓటమి భయంతో గ్రామాల్లోని సృష్టించి గెలవాలని ప్రయత్నించారన్నారు.

బ్రహ్మనాయుడు ఈగంజాయి మొక్కను గాని రౌడీ మోహన్ గాని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వేరుపాయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో ప్రశాంతంగా ఎన్నికలు




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. కొన్నిచోట్ల మాత్రం స్వల్ప ఘర్షణలు జరిగాయి. సాయంత్రం 6 గంటల సమయానికి 75 శాతం పోలింగ్ నమోదయింది. కొన్ని గ్రామాల్లో ఏవీఎంల మొరాయింపు వల్ల రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగుతూ ఉంది. నియోజకవర్గం గుంటూరు మండలం అంకిరెడ్డిపాలెం, నల్లపాడు, తురకపాలెం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు తో పాటు కొత్త మల్లయ్య పాలెం, యనమదల గ్రామాల్లో స్వల్ప సంఘటనలు జరిగాయి. వట్టిచెరుకూరు గ్రామంలో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ జరిగింది. పెదనందిపాడు మండలం నాగులపాడు లో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆ ప్రాంతాల్లో ఘర్షణ లను నివారించారు. సౌత్ డిఎస్పి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు గ్రామాల్లో పర్యటించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. వైకాపా నాయకులు లాలుపురం రాము, ఆళ్ల రవి దేవరాజ్, గుంటూరు రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి తదితరులు గ్రామాల్లో పర్యటించారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియటంతో ప్రజలతో పాటు అధికారులు, నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# వైసీపీ అరాచకాలతో ఓటర్లను భయపెట్టలేరు:మొహమ్మద్ నసీర్!



గుంటూరు, మేజర్న్యూస్: సోమవారం గుంటూరు సంగడిగుంట చలమయ్య కళాశాలలో జరిగిన ఎన్నికల బూత్ 223 దగ్గర వైసీపీ నాయకులు ప్రజలను భయపెట్టి పోలింగ్ ఆపే ప్రయత్నిస్తుండగా ఆ బూతు లో ఉన్న టిడిపి ఏజెంట్ శివ రామాంజనే యులు ఆపడానికి ప్రయత్నించినందుకు వైసీపీ నాయకులు తనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వెంటనే తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘటన స్థలానికి చేరుకొని అతనిని రక్షించి 108లో జి జి హెచ్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ జి జి హెచ్ హాస్పిటల్ ఎమర్జెన్సీ లో ఉన్న బూత్ ఏజెంట్ శివ రామాంజనేయులను పరామర్శించి తనకు తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. నసీర్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు నూరి ఫాతిమా ఓడిపోతుం దని అర్థమయి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓటర్లను ఓటు వేయ డానికి బయటికి రానివ్వకుండా చేయడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. ప్రజలు ఈ గంజాయి గుట్కా వ్యాపారులను ఇంటికి పంపించేందుకు సిద్ధమయ్యారు కాబట్టి తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవ్వరు ఆపలేరని హెచ్చరించారు. జూన్ 4వ తేదీన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని బూత్ ఏజెంట్ శివ రామాంజనేయులు పైన దాడి చేసిన వారిని కచ్చితంగా శిక్షిస్తామన్నారు.


# జగన్ జైలుకెళ్లటం ఖాయం

**-ఓటమి భయంతోనే అంబటి దాడులు**

**-ఆ ఐదు గ్రామాల్లో రిగ్గింగ్ చేపించిన అంబటి**

**-రిపోలింగ్ జరపాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశాం**

**- పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి, సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ**



సత్తెనపల్లి, మేజర్న్యూస్: ఓటమి భయంతోనే మంత్రి అంబటి రాంబాబు ముందస్తుగానే గొడవలకు సిద్ధమయ్యారని..ట్రాక్టర్లలో రాళ్లు,కర్రలు సిద్ధం చేసుకుని గంజాయి మద్యం పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులపై దాడులకి తెగబడ్డారని మాజీ మంత్రి, సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు సోమవారం పోలింగ్ అనంతరం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ నియోజకవర్గంలోని లంకెల కూరపాడు, చాగంటి వారి పాలెం,దేచవరం, చీమలమర్రి, రూపెనగుంట్ల గ్రామాల్లో అంబటి రాంబాబు వైసిపి శ్రేణులు ఓటర్లను భయపెట్టి దాడులు చేసి రిగ్గింగ్కి పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతలపై దాడులు చేసి అక్రమంగా అధికారంలోకి రావాలని దుర్మార్గానికి పాల్పడుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల అనంతరం జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. లంకెల కూరపాడు, చాగంటివారి పాలెం గ్రామాలలో రీపోలింగ్ జరపాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.

# విద్య, ఉద్యోగ సమాచారం



**తెలంగాణ దోస్త్ (DOST) నోటిఫికేషన్**

రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ (DOST-2024) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, శాతవాహన, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్‌లో డీ-ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ నోటిఫికేషన్ కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెయ్యికిపైగా డిగ్రీ కాలేజీలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ఏడాది దాదాపు నాలుగున్నర లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

**మే 6 నుంచీ రిజిస్ట్రేషన్లు**

మొత్తం మూడు విడుతల్లో అడ్మిషన్ ప్రక్రియను నిర్వహిస్తారు. మొదటి ఫేస్ రిజిస్ట్రేషన్లు మే 6న ప్రారంభమవుతాయి. ఈ నెల 25 వరకు విద్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. జూన్ 3న సీట్లను కేటాయిస్తారు. జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు విద్యర్థులు సంబంధిత కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

సెకండ్ ఫేస్ రిజిస్ట్రేషన్ జూన్ 4న ప్రారంభమవుతుంది. 13వ తేదీవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 4 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్స్ చేసుకోవచ్చు. ఇక జూన్ 18న సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో జూన్ 19 నుంచి 24వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

మూడో విడుత రిజిస్ట్రేషన్ జూన్ 19న ప్రారంభమవుతుంది. జూన్ 25 వరకు అభ్యర్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. అదే నెల 19 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వవచ్చు. జూన్ 29న సీట్లను కేటాయిస్తారు. అదే రోజు నుంచి జూలై 3 వరకు విద్యార్థులు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కాగా, మూడో విడుత రిజిస్ట్రేషన్లకు విద్యార్థులు రూ.400 చెల్లించాల్సి ఉంటుంది.

జూలై 7 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

**ఏపీ ఈఏపీసెట్ హాల్‌టికెట్లు విడుదల..**

ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 (ఈఏపీసెట్) అడ్మిట్ కార్డులు మే 7వ తేదీన విడుదలకానున్నాయి. ఈ ఏడాది ఈఏపీసెట్ 2024 పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఈఏపీసెట్ దరఖాస్తులు భారీగా పెరిగాయి. ఇప్పటి వరకూ దాదాపు 3,54,235 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మే 12 వరకు దరఖాస్తుకు అవకాశం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

రూ.5000 ఆలస్య రుసుంతో మే 10వ తేదీ వరకు, రూ.10 వేల ఆలస్య రుసుంతో మే 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు మే 16, 17 తేదీల్లో జరుగుతాయి. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశ పరీక్షలు మే 18 నుంచి 23వ తేదీ వరకు జరుగనున్నాయి.

ఈ నోటిఫికేషన్ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్, అఫిలియేటెడ్ ప్రొఫెషనల్ కాలేజీల్లో.. బీఈ, బీటెక్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

**తెలంగాణ టెట్ పరీక్షల తేదీలు....**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) పరీక్షల షెడ్యూల్ విద్యాశాఖ విడుదల చేసింది. టెట్ పరీక్షలు మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో మే 27వ తేదీన పట్టభద్ర ఎన్నికలు జరగనుండటంతో ఈ తేదీన ఎలాంటి పరీక్ష లేకుండా విద్యాశాఖ షెడ్యూల్‌ను రూపొందించింది.



TS SET - 2024 నోటిఫికేషన్ విడుదల..

**తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ సెట్)-2024**

తెలంగాణరాష్ట్రంలోని యూనివర్సిటీలు, కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్ట్‌లకు అభ్యర్థులను ఎంపిక చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) నోటిఫికేషన్ విడుదల చేసింది . మే 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 29 సబ్జెక్టుల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు.

కనీసం 55 శాతం మార్కులతో సంబంధి సబ్జెక్టులో ఎంఏ, ఎంస్సీ, ఎంకాం, ఎంబీఏ, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంసీఏ, ఎంటెక్ (సీఎస్ఈ, ఐటీ).. వంటి ఏదైనా మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు.

స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ రాసేందుకు గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ ఉండదు. ఏ వయసు వారైనా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**ముఖ్యమైన తేదీలు ..**

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ: మే 14, 2024.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జులై 2, 2024.
ఆలస్య రుసుంతో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ: జులై 26, 2024.
హాల్ టికెట్లు డౌన్‌లోడ్ ఎప్పటి నుంచంటే: ఆగస్టు 20, 2024 నుంచి
తెలంగాణ సెట్ 2024 పరీక్ష తేదీలు: ఆగస్టు 28, 29, 30, 31 తేదీల్లో జరుగుతుంది

**పరీక్ష విధానం..**

తెలంగాణ సెట్ 2024 పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుంది. మొత్తం రెండు పేపర్లకు పరీక్ష ఉంటుంది. పేపర్ 1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు కేటాయిస్తారు. పేపర్ 2లో 100 ప్రశ్నలకు గానూ 200 మార్కులు కేటాయిస్తారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షను మొత్తం 3 గంటల్లో నిర్వహిస్తారు.

**తెలంగాణ 'పది' అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్**

తెలంగాణ పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం పాఠశాల విద్యాశాఖ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూలును మే 2న విడుదల చేసింది. ఆలస్య రుసుం లేకుండా మే 16వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు.

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు జరుగుతాయి. ఒకటి లేదా రెండు లేదా మూడు సబ్జెక్టులకు పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు రూ.110 చెల్లించాలి, మూడు అంత కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 ఫీజు చెల్లించాలి.

తెలంగాణ పదో తరగతి 2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ **పరీక్షల టైం టేబుల్ ..**

జూన్ 3వ తేదీ - తెలుగు, ఫస్ట్ ల్యాంగ్వేజ్‌లో కాంపోజిట్ కోర్సు-1, కాంపోజిట్ కోర్సు-2 పరీక్షలు
జూన్ 5వ తేదీ - సెకండ్ ల్యాంగ్వేజ్
జూన్ 6వ తేదీ -ఇంగ్లిష్
జూన్ 7వ తేదీ - గణితం,
జూన్ 8వ తేదీ - భౌతికశాస్త్రం,
జూన్ 10వ తేదీ - జీవశాస్త్రం,
జూన్ 11వ తేదీ - సాంఘికశాస్త్రం,
జూన్ 12వ తేదీన ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-1
జూన్ 13వ తేదీన ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-2 పరీక్షలు

అన్ని పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. ఫస్ట్ ల్యాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సుల పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు జరుగుతాయి.

**10వతరగతి షార్ట్ మెమోలు**

ఆంధ్రప్రదేశ్‌లో 10వతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22వ తేదీన విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా విద్యార్థుల మార్కులకు సంబంధించిన షార్ట్ మెమోలు (విద్యార్థుల ఫొటోతో కూడిన మార్కుల మెమోలను) ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. విద్యార్థులు సంబంధిత పాఠశాలల ద్వారా మెమోలు పొందవచ్చు. ఇంటర్ ప్రవేశాల సమయంలో ఈ షార్ట్ మెమోలను ఉపయోగించుకోవచ్చు

**పాలిసెట్ తుది కీ...**

ఏప్రిల్ 30వ తేదీన పాలిసెట్ ప్రాథమిక కీ విడువల చేసి దీనిపై అభ్యంతరాలను కూడా స్వీకరించారు. అనంతరం ఫైనల్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఏపీ పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 27వ తేదీన జరిగింది. ఈ పరీక్ష ఫలితాలను మే 10వ తేదీలోపు ప్రకటించేందుకు సాంకేతిక విద్యా శాఖ కసరత్తు చేస్తుంది. ఈ ఏడాది ఏపీ పాలిసెట్ -2024 పరీక్షకు మొత్తం 1,59,989 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 27వ తేదీన జరిగిన పరీక్షలకు 1,41,978 (88.74 శాతం) మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

**మే 24న తెలంగాణ పాలిసెట్ పరీక్ష**

తెలంగాణ పాలిసెట్ ప్రవేశ పరీక్ష మే 24వ తేదీన జరగనుంది. ఏప్రిల్ 28వ తేదీతో దరఖాస్తుల గడువు ముగిసింది. అయితే.. రూ.300 ఆలస్య రుసుంతో మే 20 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఆసక్తిగల విద్యార్థులు https://polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా అప్లయ్ చేసుకోవచ్చు

**ఏపీ ఐసెట్ హాల్‌టికెట్లు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 హాల్‌టికెట్లను రాష్ట్ర ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, క్వాలిఫయింగ్ ఎగ్జామ్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. I CET 2024 పరీక్షను అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. ఐసెట్ 2024 ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి ఏపీ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో ఫుల్ టైం ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అభ్యర్థులకు మే 6, 7వ తేదీల్లో ఐసెట్ ప్రవేశ పరీక్ష రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. పరీక్ష అనంతరం మే 8వ తేదీన ప్రిలిమినరీ కీ.. జూన్ 20వ తేదీన ఫలితాలు విడుదల చేయనున్నారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఏపీ ఐసెట్ 2024 పరీక్షను ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తుంది.

## యూపీఎస్సీ 2025 పరీక్షల షెడ్యూల్

**UNION PUBLIC SERVICE COMMISSION**
**PROGRAMME OF EXAMINATIONS/RECRUITMENT TESTS (RTs) -2025**

| Sl. No. | Name of Examination | Date of Notification | Last Date for receipt of Applications | Date of commencement of Exam | Duration of Exam |
|---|---|---|---|---|---|
| 1. | **Reserved for UPSC RT/ Examination** | | | **11.01.2025 (Saturday)** | **2 DAYS** |
| 2. | Combined Geo-Scientist (Preliminary) Examination, 2025 | 04.09.2024 | 24.09.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 3. | Engineering Services (Preliminary) Examination, 2025 | 18.09.2024 | 08.10.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 4. | CBI (DSP) LDCE | 27.11.2024 | 17.12.2024 | 08.03.2025 (Saturday) | 2 DAYS |
| 5. | CISF AC(EXE) LDCE-2025 | 04.12.2024 | 24.12.2024 | 09.03.2025 (Sunday) | 1 DAY |
| 6. | N.D.A. & N.A. Examination (I), 2025 | 11.12.2024 | 31.12.2024 | 13.04.2025 (Sunday) | 1 DAY |
| 7. | C.D.S. Examination (I), 2025 | | | | |
| 8. | Civil Services (Preliminary) Examination, 2025 | 22.01.2025 | 11.02.2025 | 25.05.2025 (Sunday) | 1 DAY |
| 9. | Indian Forest Service (Preliminary) Examination, 2025 through CS(P) Examination 2025 | | | | |
| 10. | **Reserved for UPSC RT/ Examination** | | | **14.06.2025 (Saturday)** | **2 DAYS** |
| 11. | I.E.S./I.S.S. Examination, 2025 | 12.02.2025 | 04.03.2025 | 20.06.2025 (Friday) | 3 DAYS |
| 12. | Combined Geo-Scientist (Main) Examination, 2025 | | | 21.06.2025 (Saturday) | 2 DAYS |
| 13. | Engineering Services (Main) Examination, 2025 | | | 22.06.2025 (Sunday) | 1 DAY |
| 14. | **Reserved for UPSC RT/ Examination** | | | **05.07.2025 (Saturday)** | **2 DAYS** |
| 15. | Combined Medical Services Examination, 2025 | 19.02.2025 | 11.03.2025 | 20.07.2025 (Sunday) | 1 DAY |
| 16. | Central Armed Police Forces (ACs) Examination, 2025 | 05.03.2025 | 25.03.2025 | 03.08.2025 (Sunday) | 1 DAY |
| 17. | **Reserved for UPSC RT/ Examination** | | | **09.08.2025 (Saturday)** | **2 DAYS** |
| 18. | Civil Services (Main) Examination, 2025 | | | 22.08.2025 (Friday) | 5 DAYS |
| 19. | N.D.A. & N.A. Examination (II), 2025 | 28.05.2025 | 17.06.2025 | 14.09.2025 (Sunday) | 1 DAY |
| 20. | C.D.S. Examination (II), 2025 | | | | |
| 21. | **Reserved for UPSC RT/ Examination** | | | **04.10.2025 (Saturday)** | **2 DAYS** |
| 22. | **Reserved for UPSC RT/ Examination** | | | **01.11.2025 (Saturday)** | **2 DAYS** |
| 23. | Indian Forest Service (Main) Examination, 2025 | | | 16.11.2025 (Sunday) | 7 DAYS |
| 24. | S.O./Steno (GD-B/GD-I) LDCE | 17.09.2025 | 07.10.2025 | 13.12.2025 (Saturday) | 2 DAYS |
| 25. | **Reserved for UPSC RT/ Examination** | | | **20.12.2025 (Saturday)** | **2 DAYS** |

**Note: The dates of notification, commencement and duration of Examinations/ RTs are liable to alteration, if the circumstances so warrant.**

# వైసిపి టిడిపి ఘర్షణలతో అటు అడిగిన మాచర్ల నియోజకవర్గం







**-రెంటాల గ్రామంలో టిడిపి ఏజెంట్ల పై వైసీపీ వర్గీల దాడి**

**-తుమ్మూరు కోట గ్రామంలో పోలీసులు కళ్ళముందే కర్రలతో తీవ్ర బీభత్సం: పలుచోట్ల ఈవీఎంలు ధ్వంసం**

**-రెంటాలలో పోలింగ్ బూత్‌లో జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిర్బంధం: ఆ తదుపరి కార్లు ధ్వంసం**

**-అందుకు ప్రతిగా పాల్వాయి గేటు గ్రామంలో ఎమ్మెల్యేను ప్రతిఘటన టిడిపి కార్యకర్తలు**

**పలుచోట్ల రాళ్లదాడులు పచ్చని పల్లెలు-మాచర్లలో టిడిపి నేత ఇంటిపై వైసిపి మూకల దాడి**

**అల్లర్లను నియంత్రించలేకపోయిన పోలీసు యంత్రాంగం**

మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్ః మాచర్ల నియోజకవర్గం లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు రణ రంగంగా మారాయి.ఇప్పటి వరకూ నాలుగు సార్లు విజయం సాధించిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో తన పట్టును కోల్పోకుండా 5వ సారి వైసీపీ జెండాను ఎగర వేసేందుకు గట్టిగా కృషి చేస్తున్నారు. అదే స్థాయిలో తెదేపా కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కూడా నియోజకవర్గంలో ఇన్చార్జిగా అడుగుపెట్టిన నాటినుండి కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేసుకుంటూ వస్తున్నారు.ఈ తరుణంలో మాకు ఎదురు లేదనుకుంటున్న ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ వచ్చారు.చివరకు సోమవారం జరిగిన ఎన్నికలలో టిడిపి ఏజెంట్లను బూతులలో కూర్చోని ఇవ్వకుండా చేసే ప్రయత్నంలో భాగంగా రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో ఇద్దరు టిడిపి ఏజెంట్ల కుటుంబాలపై వైసీపీ కార్యకర్తలు సోమవారం ఉదయం దాడి చేశారు.దానికంటే ముందు ఆదివారం రాత్రి కూడా టిడిపి ఏజెంట్ల పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ నేపథ్యంలో వైసిపి టిడిపి మధ్య వివాదం మరింత ముదిరింది.ఈ క్రమంలో తెదేపా అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి రెంటాలలో వైసిపి మూకల చేతిలో గాయపడిన ఏజెంట్లను పరామర్శించేందుకు వెళ్లి అక్కడే ఒక బూతులో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు బూతులోకి వెళ్ళగా అదే సమయంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు బ్రహ్మారెడ్డిని తలుపులు వేసి నిర్బంధించారు. అనంతరం ఆయన వాహనాలను ధ్వంసం చేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న అదే మండలంలోని తుమ్మురుకోట, పాల్వాయి గేటు గ్రామాల టిడిపి కార్యకర్తలు ఆయా గ్రామాలలో ఉన్న వైసిపి కార్యకర్తలపై దాడి చేయడమే కాకుండా, పాల్వాయి గేటు గ్రామంలో ఎమ్మెల్యే పిఆర్కె ను ప్రతిఘటించారు. ఆయన ముందే వైసిపి కార్యకర్తలను పోలింగ్ బూతుల్లోకి రాకుండా హుకుం జారీ చేశారు.అదే సమయంలో ఎమ్మెల్యే పిఆర్కె ను కూడా దుర్భాషలాడుతూ మహిళలు ఆయనపై దుమ్మెత్తి పోశారు.దీనిపై ఆగ్రహించిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి తన అనుచరులతో మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో ఉన్న టిడిపి నాయకులు యనుముల కేశవరెడ్డి ఇంటిపై దాడి చేసి వాహనాలను ధ్వంసం చేసి, అక్కడున్న టిడిపి కార్యకర్తలపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఇదిలా ఉండగా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలో ఉన్న కేపీ గూడెం,పట్ల వీడు,లోయపల్లి, జెండా పెంట గ్రామాలలో, దుర్గి మండలంలోని ముటుకూరు, పోలేపల్లి, కారంపూడి మండలంలో ఒప్పిచర్ల గ్రామాలలో వైసీపీ టిడిపి వర్గాలు పరస్పర దాడులకు దిగాయి.ఈ దాడులలో ఒప్పిచర్ల, తుమ్ము కోట, పాల్వాయి గేటు, జెట్టిపాలెం గ్రామాలలో ఘర్షణలు జరిగి ఈవియం లు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఎన్నికల అధికారి శ్యాం ప్రసాద్ మరలా ఈవీఎంలను తెప్పించి పోలింగ్ ను పునరుద్ధరించారు.

భయం గుప్పెట్లో మాచర్ల నియోజకవర్గ ప్రజలు : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన ఘర్షణలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి.ఓ సందర్భంలో ప్రజలు ఓటు వేసేందుకు కూడా బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది.రెండు ప్రధాన పార్టీల ఆధిపత్య పోరులో ఒకరిపై ఒకరు చేసుకున్న దాడులను సోషల్ మీడియాలో చూసి ప్రజలు బీతావహులవుతున్నారు.

### ఘర్షణలకు పోలీసుల వైఫల్యమే కారణం ...

సోమవారం మాచర్ల నియోజకవర్గం లో జరిగిన ఘర్షణలకు పూర్తిగా పోలీసుల వైఫల్యమే కారణం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రెంటచింతల మండలం తుమ్మురుకోట గ్రామంలో సుమారు 200 మంది పోలీసులు ఉన్నప్పటికీ తెదేపా కార్యకర్తలు కర్రలు ఆయుధాలతో పోలీసుల కళ్ళముందే విధ్వంసానికి వెళుతుండగా చూస్తూ ఊరుకున్నారే తప్ప వారిని కట్టడి చేయడంలో విఫలమయ్యారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నంబూరు శంకర్రావు, భాష్యం ప్రవీణ్, కొమ్మాలపాటి శ్రీధర్





పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉదయం ఆరున్నర గంటల నుండి ఓటు వేసేందుకు ఓటర్లు బారులు గంటల తరబడి నిరీక్షించి మరి వారు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెదకూరపాడు మండలంలోని బలుసుపాడులో రాత్రి 10 గంటల తర్వాత కూడా ఓటర్లు భారీ ఉండడంతో పోలింగ్ జరిగింది పెదకూరపాడులో రాత్రి 8గంటలకు మండలంలోని గారపాడులో 9 గంటల వరకు పోలింగ్ జరిగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మురా రించడంతో గంటలు తరబడి ఓటర్లు జియో లోనే నిలబడాల్సి వచ్చింది ఒక్క పూతతో చేసిన ఓటర్లు అల్లాడిపోయారు పలుచోట్ల పోలింగ్ కేంద్రాల్లో కూడా సరైన వసతులు లేక పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు మండలంలోని బలుసుపాడు లో ఎలిమెంటరీ స్కూల్లో రెండు పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడంతో ఓటు వేసి వెళ్లేవారు ఇబ్బందులు పడ్డారు. సమస్యాత్మక అత్యంత సమస్య ఆత్మక గ్రామాల్లో కూడా పోలీసులు తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు జరిగి వైసిపి, టిడిపిలకు చెందినవారు కొట్లాడుకున్నారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ భార్య మాధవి లత కుమారుడు సాయి సుధాకర్, కుమార్తె కోడలు ఓటును వేశారు పెద్దకూరపాడు మండలంలోని 70 తాలూకా పెద్దకూరపాడు శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ అభ్యర్థి నంబూరు శంకర్రావు తన ఓటును వినియోగించుకున్నారు. తుళ్లూరు మండలంలోని పెదపరిమి లో పెదకూరపాడు టిడిపి నియోజకవర్గ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఓటు వేశారు.

## లాలుపురంలో 82.81 శాతం ఓటింగ్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సోమవారం ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. గ్రామ పరిధిలో 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే లింగాయపాలెం గ్రామంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆరు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5004 ఓట్లు ఉన్నాయి. వాటిల్లో మొత్తం 4144 ఓట్లు అంటే 82.81 శాతం పోలైనాయి. పోలింగ్ బూత్ 95 లో 834 ఓట్లకు గాను 658, 96 లో 747 ఓట్లకు గాను 601, 97లో 634 ఓట్లకు గాను 572, 98లో 826 ఓట్లకు 647, 99 లో 827 ఓట్లకు 718, లింగాయపాలెం పోలింగ్ కేంద్రం 100లో 1136 ఓట్లకు 948 చొప్పున ఓట్లు పోలైనాయి. ఉదయం ఏడు గంటలకి ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరి నిలబడ్డారు. గ్రామంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియటంతో గ్రామస్తులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## దొండపాడు ఘటనకు ప్రతిఘటన



నరసరావుపేట మేజర్ న్యూస్ మండలంలోని దొండపాడు గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి కృష్ణదేవరాయలు పై జరిగిన ఘటనకు ప్రతి ఘటన లా మారిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ. దొండపాడు గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి కృష్ణదేవరాయలు పోలింగ్‌బూత్‌లోకి అనుమతి లేదంటూ వైసిపి కార్యకర్తలు అనుమతికి నిరాకరించారు పల్నాడు జిల్లా ట్రైనీ కలెక్టర్ కల్ప శ్రీ అభ్యర్థికి అనుమతి ఉంది అని చెప్పిన వారి మాటను లెక్కచేయకుండా ఇక పాల్పడమే కాకుండా వాహనాలను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై రాళ్ల దాడి చేశారు. కాకుండా అక్కడ ఉన్నటువంటి వాహనాల అద్దాలను పగలగొట్టారు. హాస్పటల్లపై రాళ్ల దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య దాడి యుద్ధంలా మారింది. కొద్దిసేపటి తర్వాత టిడిపి సింబల్ తో వస్తున్న బొలెరో వాహనాన్ని వైసీపీ కార్యకర్తలు దహనం చేశారు. స్వల్ప వ్యవధితో ఎన్నికల ముగిసే వేళ వైసిపి టిడిపిల మధ్య ఎవరికివారు తగ్గేదే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.